విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, బుధవారం 21, మే 2025

జిల్లా మహానాడును జయప్రదం చేయండి

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : 22న నంద్యాల జిల్లా మహానాడును జయ ప్రదం చేయండని టిడిపి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మల్లెల రాజశేఖర్, ఎన్ఎండి ఫిరోజ్‌లు పిలుపునిచ్చారు. నంద్యాల పార్లమెంట్ మహానాడు జరుగు స్థల ప్రాంగణం టెక్కే మార్కెట్ యార్డ్ స్థలాన్ని టిడిపి జిల్లా అధ్యక్ష, కార్య దర్శులు మల్లెల రాజశేఖర్ గౌడ్ ఎన్ఎండి ఫిరోజ్ లు పరిశీలించారు. నంద్యాల పార్లమెంట్ మహానాడు 2025 జరుగు స్థల ప్రాంగణాన్ని నంద్యాల టిడిపి జిల్లా అధ్యక్షులు మల్లెల రాజశేఖర్ గౌడ్, జిల్లా కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్, నాయకులతో కలిసి నంద్యాల టెక్కే మార్కెట్ యార్డ్ స్థల ప్రాంగణాన్ని పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా మల్లెల రాజశేఖర్ గౌడ్, ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ ఈనెల 22వ తేదీ గురువారం ఉదయం 10 గంటలకు టెక్కే మార్కెట్ యార్డులో జరుగు పార్లమెంట్ మహానాడును జయప్రదం చేయాలని టిడిపి శ్రేణులకు పిలుపునిచ్చారు. కనీవిని ఎరగని రీతిలో పార్లమెంట్ మహానాడు జరుగుతుందన్నారు. దీనికి పార్లమెంట్ వైజ్‌గా 7 నియోజకవర్గాల టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొంటున్నా రన్నారు. ప్రతి ఒక నాయకుడు, కార్యకర్త ఈ మహా నాడులో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరారు.

ఘనంగా సీఐ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - నందికొట్కూరు: తన ధైర్యమే శ్వాసగా ప్రజా శ్రేయస్సు, తను నమ్ముకున్న వృత్తిని ధర్మాని పాటిస్తూ ప్రజా ధర్మ యుద్ధంలో ధర్మం వైపు పోరాడుతూ, తనకంటూ ఒక ప్రత్యేక స్థానాని సంపాదించుకున్న యంగ్ డైనమిక్ నందికొట్కూరు రూరల్ సీఐ సుబ్రహ్మణ్యం పుట్టినరోజు వేడుకలు మంగళవారం స్థానిక సర్కిల్ కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా నాయకులు రమేష్ బాబు, ఎస్సీ, ఎస్టీ, విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ లింగాల స్వాములు, టిడిపి యువ నాయకులు ప్రభు కుమార్, రవి చౌదరి, పోలీసు సిబ్బంది, ప్రజా సంఘాల నాయకులు, కుల సంఘాల నాయకులు, విద్యార్థి సంఘాల నాయకులు పాత్రికేయులు సిఐ సుబ్రహ్మణ్యంకు శాలువలతో సత్కరించి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

నిండు ప్రాణాన్ని కాపాడితే దేవుడే..

విశాలాంధ్ర - బనగానపల్లె: జూనియర్ ఎన్టీఆర్ పుట్టినరోజు సందర్భంగా బనగానపల్లె పట్టణంలోని హై స్కూల్ గ్రౌండ్ నందు జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు, ఫ్రెండ్స్ బ్లడ్ గ్రూప్ వారి ఆధ్వర్యంలో మంగళవారం నాడు మెగా రక్తదాన శిబిరాన్ని అర్బన్ సీఐ ప్రవీణ్ కుమార్, ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు టంగుటూరి సీనయ్యలు ప్రారంభించారు. ముందుగా భారత్ - పాక్‌ల మధ్య యుద్ధంలో అమరుడైన మురళి నాయక్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వివిధ ప్రమాదాల్లో తీవ్రంగా గాయపడి అవసరమైన వారికి సంబంధించిన గ్రూప్ రక్తం లభించక ఎంతో మంది ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు చోటు చేసుకుంటుండడం మనకు తెలిసిందే. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ బ్లడ్ గ్రూప్ ప్రతినిధి షాషావలి, గణేష్ కమిటీ అధ్యక్షుడు మల్లారెడ్డి, నాగేష్, ఉపాధ్యాయుడు నాగరాజు, హైదర్, పబ్లి కుర్రాడు, ఉదయ్, జాకీర్, అశోక్, సాయిరాం, అత్తార్ అన్ను, మారుతీ సాకారం,బ్లడ్ అచ్చు, మౌల, మహేష్, కర్నాటి అభిలాష్, సూర్య వర్ధన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు..

మహానాడు నిర్వహణలో మంత్రికి చోటు

విశాలాంధ్ర - బనగానపల్లె: ఈ నెల 27, 28, 29న కడపలో నిర్వహిస్తున్న టీడీపీ మహానాడు కార్యక్రమ కమిటీలలో భాగంగా సమన్వయ కమిటీ, జన సమీకరణ కమిటీ, భోజనాలు ఏర్పాట్లు కన్వీనర్ కమిటీ, వసతి ఏర్పాట్లకు కమిటీలలో రాష్ట్ర రోడ్డు భవనాలు, మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల శాఖ బీసీ జనార్ధన్ రెడ్డి నియమితులయ్యారు.

హాస్పిటల్ సేవలను సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర -మిడుతూరు: ప్రభుత్వ హాస్పిటల్‌కు వచ్చే రోగులు హాస్పిటల్లో అందించే వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కడుమూరు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాజు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని కడుమూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిబ్బందికి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హాస్పిటల్‌కు వచ్చే రోగులు ఆధార్ కార్డు, ఆధార్ కార్డుకు లింక్ అయినా మొబైల్ నెంబర్, తప్పనిసరిగా తీసుకొని వస్తే, రోగికి ఏబి హెచ్ఎఐడి నెంబర్ అందజేసి మందులను ఉచితంగా పంపిణీ చేస్తారని తెలిపారు. కార్యక్రమంలో హాస్పిటల్స్ సిబ్బంది పాల్గొన్నారు

క్రీడాకారుల అభివృద్ధికి కృషి చేస్తా : పీఈటీ

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్ : ఆత్మకూరు పట్టణం ప్రవేట్ పీఈటీ పుల్లయ్య మాట్లాడుతూ ఇటీవలే వివిధ ప్రాంతాలలో జిల్లా స్థాయి ఓపెన్ కబడ్డీ పోటీలలో చక్కని ప్రతిభ కనబరిచిన దేవరకొండ రమేష్ కబడ్డీ క్రీడాకారుల కోసం నిరంతరం శ్రమిస్తూ గ్రామీణ ప్రాంతా క్రీడాకాలను తయారు చేస్తూ క్రీడాకారులలో ఉన్న ప్రతిభను వెలికి తీస్తూ శిక్షణ ఇస్తున్నటువంటి దేవరకొండ రమేష్ ను ఇలాంటి క్రీడాకారులను మరి ఎంతో మంది తయారు చేయాలని కబడ్డీ విజయ సాధన కోసం కృషి చేస్తున్న దేవరకొండ రమేష్ కు క్రీడ ట్రోఫీ ఆర్థిక సహాయంతో ఘనంగా పీఈటీ పుల్లయ్య అభినందించారు.

బస్తాలు పడి, ఇద్దరికీ గాయాలు

విశాలాంధ్ర - రుద్రవరం: మండలంలోని బి.నాగిరెడ్డి పల్లె మెట్ట దగ్గర ఉన్న గోడౌన్‌లో వరి బస్తాలు మీద పడి ఇద్దరికీ గాయాలు అయ్యాయి. గ్రామస్తులు వివరాల మేరకు మంగళవారం ఎర్రగుంట్ల గ్రామానికి చెందిన జమాల్ బాష, మహమ్మద్ హుస్సేన్ అనేవారు గోడౌన్లో వరి బస్తాలు దించుతూ ఉండగా, ప్రమాదవశాత్తు వారి ఇరువురి కాళ్ళపై పడ్డాయి అన్నారు. దీంతో వారికి గాయాలు కాగా, రుద్రవరం 108 వాహనంలో ప్రధమ చికిత్స చేసి మెరుగైన చికిత్స కోసం నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు గ్రామస్తులు తెలిపారు.

పదవులు అనుభవిస్తూ అభివృద్ధి మరచిన కోట్ల, కేఈ కుటుంబాలు

విశాలాంధ్ర - డోన్ రూరల్: అభివృద్ధి గురించి కోట్ల, కేఈ కుటుంబాలే మాట్లాడాలని రాష్ట్ర మాజీ మీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు అన్నారు. ఉన్నత పదవులు అనుభ వించి నియోజక వర్గ అభివృద్ధి మరచారని, ఇది క్షమించ రాని ద్రోహం అని కోట్ల, కేఈ కుటుంబాలపై నిప్పులు చెరిగారు. స్థానిక వైసీపీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ అధికారంలో ఉన్నా లేకున్నా ప్రజల కోసం పాటుపడేది రాష్ట్ర మాజీ ఆర్థిక మంత్రి బుగ్గన మాత్రమేనని చెప్పారు. నియోజకవర్గంలోని అన్ని చెరువులకు నీరు అందించిన ఘనత బుగ్గన రాజారెడ్డికి దక్కుతుందన్నారు. నియోజక వర్గంలో వైద్యశాలలు, విద్యాలయాలు భవనాల నిర్మాణాలను ప్రజలకు అంకితమిచ్చిన భవన నిర్మాత బుగ్గన రాజారెడ్డి అని కొనియాడారు.

పార్టీలు మారడంలో బ్రాండ్, అంబాసిడర్ వలసల: పార్టీలు మార్చడంలో రంగులు మార్చే ఊసరవెల్లి కన్నా ఎక్కువగా ప్రమాద కరమైన వ్యక్తి వలసల రామకృష్ణ అని నంద్యాల జిల్లా వైసీపీ అధికార ప్రతినిధి రామకృష్ణ, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ రామచంద్రుడు, మున్సిపల్ వైఎస్ చైర్మన్ జాకీర్ అన్నారు. మినీ మహానాడులో బుగ్గన ప్రసన్న లక్ష్మి తదితరులు టిడిపి నాయకులు చేసిన అభివృద్ధి ఏమీలేక మాజీ ఆర్థిక మంత్రిపై అభాండాలు వేయడం టిడిపి నాయకులకు మతిభ్రమించినట్లు ఉందన్నారు. గజేంద్ర, పోస్టు ప్రసాద్, సోమేశ్ యాదవ్, రాజ వర్ధన్, పాతపేట హరి, శ్రీనివాసులు, చిరంజీవి, సుంకన్న, వడ్డే రంగస్వామి, సురేష్ పాల్గొన్నారు.

తహశీల్దార్‌ను కలిసిన రైతు సంఘం నాయకులు

విశాలాంధ్ర- కొలిమిగుండ్ల: రాంకో, అల్ట్రాటెక్ సిమెంట్ పరిశ్రమల నుండి వెలువడుతున్న కాలుష్యంతో దెబ్బ తింటున్న పంటలపై రైతు సంఘం నాయకుల ఆధ్వర్యంలో బాధిత రైతులు ఈనెల 12వ తేదీన మండల తహశీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. నంద్యాల సిపిఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు, ఏఐకేఎస్ జిల్లా కార్యదర్శి సోమన్న, మండల కార్యదర్శి పుల్లయ్య తదితరుల ఆధ్వర్యంలో రైతులు తహశీల్దార్ బాలిశ్వర్ రెడ్డికి ఫిర్యాదు చేయగా, ఈ నెల 19వ తేదీన సిమెంట్ పరిశ్రమల అధికారులను పిలిపించి రైతులతో సమావేశాన్ని నిర్వహిస్తానని తహశీల్దార్ హామీ ఇచ్చారు. 19వ తేదీ పూర్తి కావడంతో రైతు సంఘం నాయకులు పుల్లయ్య, పెద్దయ్య, వినయ్, వేణుగోపాల్ రెడ్డి తదితరులు తహశీల్దార్ బాలిశ్వర్ రెడ్డిని మంగళవారం కలిసి మరోసారి గుర్తు చేశారు. మండలంలోని కలవటాల పరిధిలో రాంకో, తుమ్మలపెంట పరిధిలోని అల్ట్రాటెక్ సిమెంట్ పరిశ్రమల నుండి వెలువడుతున్న దుమ్ము, దూళి, కాలుష్యంతో చుట్టుపక్కల రైతులు సాగు చేస్తున్న పంటలు దెబ్బ తింటున్నాయని గత కొన్ని సంవత్సరాలుగా రైతులు ఆవేదన చెందుతున్నారు. బాధిత రైతుల పక్షాన సిపిఐ ఆధ్వర్యంలో ఇప్పటికే జిల్లా ఉన్నతాధికారులను కలిసి ఫిర్యాదు చేశారు. రైతు సంఘం నాయకులు తహశీల్దార్‌ను మరోమారు విజ్ఞప్తి చేయడంతో ఈ నెల 21వ తేదీన రాంకో సిమెంట్ పరిశ్రమ తహశీల్దార్ కార్యాలయం వచ్చి బాధిత రైతులతో మాట్లాడే విధంగా సమావేశాన్ని ఏర్పాటు చేస్తానని రైతు సంఘం

సీపీఐ సీనియర్ నాయకులు మల్కాపురం మద్దిలేటి మృతి

విశాలాంధ్ర -డోన్ : డోన్ మండలం చిన్న మల్కాపురం గ్రామ నివాసి సీపీఐ సీనియర్ నాయకులు వట్టివల్ల మద్దిలేటి అనారోగ్యంతో మంగళవారం సమయంలో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగ నాయుడు, జిల్లా కార్యవర్గ సభ్యులు కె.రాధాకృష్ణ, పెద్ద మల్కాపురం నాయకులు బాష, కార్యకర్త ట్రాక్టర్ శీను, సిద్దులు మృతదేహంపై ఎర్ర జెండా కప్పి పూలమాలవేసి నివాళులర్పించి మౌనం పాటించారు. ఈ సందర్భంగా ఎన్.రంగ నాయుడు, రాధాకృష్ణ మాట్లాడుతూ మల్కాపురం గ్రామానికి చెందిన వట్టివల్ల గొల్ల మద్దిలేటి డోన్ నియోజకవర్గంలో భూస్వామ్య పెత్తందార విధానాలను వ్యతిరేకంగా జరిగే పోరాటంలో అమరజీవి కామ్రేడ్ నక్కి రామన్న సహచరత్వంతో ఎర్రజెండా ఉద్యమానికి ఆకర్షితుడై డోన్‌లో జరిగిన అనేక పోరాటాలకు పాల్గొని, ఎర్ర జెండా ఎదుగుదలకు తన వంతుగా కృషి చేసిన గొప్ప వ్యక్తన్నారు. కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తగా నిబద్ధతతో పార్టీ ఆశయాలను, నిర్ణయాలను అమలు చేస్తూ పార్టీ ఆశయ సాధన కోసం కడవరకు పోరాడిన కమ్యూనిస్టుగా గుర్తింపు కలిగిన వ్యక్తి అని కొనియాడారు. మాటకు, విలువలకు కట్టుబడిన కమ్యూనిస్టు కార్యకర్త మరణం తీరనిలోటని వారు ఆవేదన వ్యక్తం చేశారు. చిన్న మల్కాపురం గ్రామంలో ఒకే కుటుంబం ఎర్రజెండా పట్టి చివరి వరకు ఎర్రజెండాతోనే ఉన్న ఏకైక కార్యకర్త అని ఆయన మరణం పార్టీకి తీరని లోటని వారన్నారు. ఆయన మృతి పట్ల సీపీఐ నంద్యాల జిల్లా సమితి డోన్ మండల సమితి ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు.

మద్దిలేటి మృతి బాధాకరం : డోన్ మండలం చిన్న మల్కాపురం గ్రామ సీపీఐ సీనియర్ నాయకులు కామ్రేడ్ వట్టి వల్ల గొల్ల మద్దిలేటి మృతికి సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.రామాంజనేయులు ఓ ప్రకటనలో సంతాపాన్ని తెలిపారు. సాధారణ రైతు కుటుంబానికి చెందిన కామ్రేడ్ మద్దిలేటి డోన్ తాలూకాలో ఫ్యూడల్ పెత్తందారి తనానికి వ్యతిరేకంగా కామ్రేడ్ నక్కి రామన్న చేసిన పోరాటాల స్ఫూర్తితో పార్టీ పట్ల ఆకర్షితులయి గ్రామంలో సీపీఐ శాఖను ఏర్పాటు చేసి ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటాలు చేసారన్నారు. తన తుది శ్వాస వదిలే వరకు పార్టీ పట్ల నిస్వా ర్థంగా, నిబద్ధత, అంకిత భావం తో పని చేసి ఎన్ని ఒడు దుడుకులు వచ్చినప్పటికి ఆ గ్రామంలో పార్టీ నాయకునిగా తాలూకాలో పార్టీ ప్రజా సమస్యలపై చేసిన అనేక పోరాటాలలో చురుకుగా పాల్గొన్న మద్దిలేటి మృతి పార్టీకి తీరని లోటన్నారు. ఆయన మృతికి సంతాపాన్ని, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

నాలుగు లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా నిరసన

విశాలాంధ్ర - నంద్యాల అర్బన్: కార్మికులు, ఉద్యోగులను మరింత అభద్రతాలోకి నెట్టిన లేబర్ కోర్సును రద్దు చేయాలని కార్మిక ప్రజా సంఘాలు ఆధ్వర్యంలో నంద్యాల పట్టణంలోని గాంధీ చౌక్ నందు ప్రజా సంఘాలు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి సీఐటీయూ పట్టణ అధ్యక్షుడు లక్ష్మణ్, ఏఐటీయూసీ జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రెటరీ పి.మురళీధర్, ఏఐటియుసి పట్టణ కార్యదర్శి డి.శ్రీనివాసులు మరియు సీఐటీయూ జిల్లా కార్యదర్శి నాగరాజు, సీఐటీయూ పట్టణ కార్యదర్శి గౌస్, వెంకట లింగం పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలను ఎన్నో ఏళ్లుగా సాధించుకున్న హక్కులను నిర్వీర్యం చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం 44 కార్మిక హక్కులను నాలుగు కోడ్ లుగా విభజించి పరిపాలన చేయాలని ఆలోచన చేస్తుందని ఆరోపించారు. ఈ కోడ్‌లు అమలు అయితే దేశవ్యాప్తంగా విద్యుత్, రవాణా, బ్యాంకులు, ఇన్సూరెన్స్, స్టీల్ తదితర రంగాలను ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ పరం చేయనుందన్నారు. ఇప్పటికే విశాఖ స్టీల్ ప్రైవేటు పరం కాకుండా కార్మికులు అడ్డుకుంటున్నారని ప్రైవేటీకరణ వలన కార్మికులు ప్రజలపై మరింత భారం పడుతుందన్నారు. ప్రభుత్వ సంస్థలు ప్రైవేట్ కార్పొరేట్ సంస్థల చేతుల్లోకి వెళితే ఆర్థిక అసమానతలు మరింత పెరుగుతాయని ప్రభుత్వ రంగాన్ని కాపాడుకునేందుకు కార్మికులు సమ్మెకు పిలుపునిచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ తోట మద్దులు, అన్వర్, మాగబుల్ బాష, నారాయణ, మద్దిలేటి, మహిళ నాయకురాలు సుబ్బమ్మ, పకీరమ్మ, లక్ష్మీదేవి, అమ్మ కాశమ్మ, నాయకులు రంజిత్, ప్రతాప్, శివరాముదు, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు బిల్లులు విడుదల చేయండి

విశాలాంధ్ర - నంద్యాల అర్బన్: రాష్ట్ర వ్యాప్తంగా మధ్యాహ్న భోజన పథకంలో పనిచేస్తున్న కార్మికులకు గత ఐదు మాసాలుగా బిల్లులు, వేతనాలు పెండింగ్లో ఉండడం వల్ల తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తక్షణమే బిల్లులు విడుదల చేయాలని ఏఐటీయూసీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం డీఈవో జనార్దన్ రెడ్డిని కలిసి సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి ఎం.రమేష్ బాబు, పట్టణ కార్యదర్శి డి.శ్రీనివాసులు మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం ప్రారంభంలో కేజీబీవీ టైప్ 4, టైప్ 3 ఔట్సోర్సింగ్ ఉద్యోగులు అపాయింట్ అయ్యారని ఇంతవరకు వేతనాలు విడుదల చేయకపోవడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. గత ఏడు మాసలుగా కార్మికులకు రావాల్సిన వేతనాలు విడుదల చేయకపోవడం తగదన్నారు. మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు మోడల్ స్కూల్ హాస్టల్, కేజీబీవీ ఉద్యోగులకు విద్యా సంవత్సరం ప్రారంభం నుండి వేతనాలు విడుదల చేయకపోతే వారి కుటుంబాలు ఎలా గడవాలని వారు ప్రశ్నించారు. తక్షణమే పెండింగ్లో ఉన్న కార్మికుల వేతనాలు విడుదల చేయాలని వారి డిమాండ్ చేశారు. ఈ విషయంపై రాష్ట్ర విద్యాశాఖ అధికారి విచారణ జరిపించి బిల్లులు వేతనాలు విడుదల చేయాలని వారు కోరారు. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలకు పిలుపునిస్తామన్నారు.

యాగంటి క్షేత్రంలో బీసీ ఇందిరారెడ్డి

విశాలాంధ్ర - బనగానపల్లె: మండల పరిధిలోని ప్రముఖ శైవ క్షేత్రం యాగంటి, శ్రీ ఉమా మహేశ్వర స్వామిని రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సతీమణి బీసీ ఇందిరా రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. బీసీ ఇందిరా రెడ్డి ఆలయం చేరుకోగానే ఈవో బి.చంద్రుడు ఆలయ పండితులు ఆలయ మర్యాదలతో ఘణ స్వాగతం పలికారు. ఆలయ పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించిన తర్వాత స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. యాగంటి పల్లె ఉపసర్పంచ్ బండి మౌళీశ్వర రెడ్డి, పాతపాడు సర్పంచ్ మహేష్ రెడ్డి, భరతుడు, శంకేశ్వర రెడ్డి,మల్లేష్ రెడ్డి, రామశేఖర్, అర్చకులు, ఆలయ సిబ్బంది రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయండి : ఎంపీపీ

విశాలాంధ్ర - శిరివెళ్ల : మండల పరిధిలోని ఆయా గ్రామాల్లోని అధికారులు ప్రజాప్రతినిధులు ప్రజా సమస్యల పరిష్కారానికి తమవంతు కృషి చేయాలని మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు నాయక్ మహమ్మద్ వసీం అన్నారు. స్థానిక మండల ప్రజా పరిషత్ సమావేశ భవనంలో ఎంపీడీవో సి.శివ మల్లేశ్వరప్ప అధ్యక్షతన మంగళవారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. మండల స్థాయి అధికారులు తమ తమ శాఖల పరిధిలోని ప్రగతి నివేదికలను సమావేశంలో చదివి వినిపించారు. సమావేశానికి ప్రతి అధికారులు సంబంధిత ప్రజా ప్రతినిధులు సకాలంలో హాజరు అయ్యి తమ పరిధిలోని సమస్యలను సమావేశం దృష్టికి తీసుకురావాలని, సమావేశానికి గైర్హాజరు అయ్యే వారికి నోటీసులు ఇస్తున్నట్లు ఎంపిడిఓ తెలిపారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభం కాబోతున్న నేపథ్యంలో ఏసీ కెనాల్ మరియు తెలుగ ఏఈలు సమావేశానికి గైర్హాజరు కావడంతో ఈ సందర్భంగా సంజాయిసి నోటీసులు ఇచ్చి వివరణ కొరాతామని ఈ సందర్భంగా ఎంపీడీవో శివ మల్లేశ్వరప్ప అన్నారు. రీసర్వే అధికారులకు చూపించి సక్రమంగా ఎంట్రీ చేశారో లేదో ప్రారంభ దశలోనే పరిశీలించుకోవాలని తహశీల్దార్ పుష్పకుమారి రైతులకు తెలిపారు.రెవెన్యు వ్యవసాయ పశు సంవర్ధక గృహనిర్మాణ వైద్య ఆరోగ్యశాఖ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, ఆయా ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని విజయవంతం చేయండి

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల: అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా బుధవారం నంద్యాల పట్టణ పద్మావతి నగర్ ఇండోర్ స్టేడియంలో అందరి చేత యోగ నిర్వహించేందుకు ఏర్పాట్లు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి మాట్లాడుతూ 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ సందర్భంగా ఇండోర్ స్టేడియంలో యోగలో పాల్గొనేందుకు ప్రజా ప్రతినిధులను కూడా భాగస్వామ్యం చేయడంతో పాటు అందరికీ ఆహ్వాన కార్డులు అందజేయాలని డిఆర్ఓను కలెక్టర్ ఆదేశించారు. ఇండోర్ స్టేడియం, పరిసర ప్రాంతాల్లో పెద్ద ఎత్తున శానిటేషన్ చర్యలు తీసుకోవాలని కమీషనర్ ను ఆదేశించారు. యోగ డే కోసం చక్కటి బ్యాక్ డ్రాప్ ఏర్పాటు చేసి కర్టెన్ రైజర్స్ సిద్ధం చేయాలని డిఎస్డిఓ, డిఎంహెచ్ఓ, మున్సిపల్ కమీషనర్ లను ఆదేశించారు. కార్యక్రమంలో యోగ అసోసియేషన్ సభ్యులు, విద్యార్థులు, యోగా కోచ్‌లను భాగస్వామ్యం చేయాలన్నారు.

కక్ష్య కట్టి దాడులు చేస్తున్నారా..

మైనింగ్, పోలీసులపై వెలువెత్తుతున్న ఆరోపణలు

ఆవేదన చెందుతున్న బాధితులు

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : కొందరిపై కావాలని మైనింగ్, పోలీసులు కక్ష సాధింపుకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. అక్రమ మైనింగ్ అనో క్వారీని అక్రమంగా యంత్రాలతో తవ్వేస్తున్నా రంటూ కొందరిని వేధిస్తూ కేసులు నమోదు చేస్తుం డటంపట్ల విమర్శలు వెలువెత్తుతున్నాయి. మంగళ వారం మండలంలోని బెలుం సింగవరం గ్రామ పరిధిలో ఓ నాయకుడికి సంబంధించిన ప్రొక్లైన్ (హైడ్రాలిక్ ఎక్స్కావేటర్), టిప్పర్‌ను, మైనింగ్ పోలీస్ అధికారులు సీజ్‌చేసి కేసు నమోదు చేశారు. ఇలాంటి దాడులను ఎప్పుడూ చూడలేదని బాధిత నాయకుడు ఆవేదన వ్యక్తం చేశారు. మూడు రోజుల కిందట క్వారీలోని నాపరాయి వేస్టేజ్‌ని తొలగించేందుకు బాడుగకు ప్రొక్లైన్, టిప్పర్ను పంపించమని గని యజమాని అడిగితే పంపించానని తెలిపారు. క్వారీలో అదే రోజు పని అయిపోయిన తర్వాత అక్కడే మూడు రోజుల నుండి నిలిపి ఉంచిన ప్రొక్లైన్, టిప్పరుపే అధికారులు దాడి చేసి కేసు నమోదు చేశారని తెలిపారు. కష్టాలు, నష్టాలలో ఉన్న నాపరాల పరిశ్రమను ఆదుకోవాల్సిన ప్రభుత్వ అధికారులు వెంటపడి సీజ్ చేయడంపై ఆశ్చర్యం వ్యక్తం చేశారు. బెలుం, బెలుం సింగవరం గ్రామాల చుట్టూ ప్రభుత్వ భూములలో విచ్చలవిడిగా అక్రమ మైనింగ్ జరుగుతు కోట్లాది రూపాయలు కొల్లగొడుతున్న మైనింగ్ అధికారులకు కనపడక పోవడం శోచనీయమన్నారు. కల్లేదుటే జీఎన్ ఎస్ఎస్ కాలువను కనుమరుగు చేస్తు అక్రమైనింగ్ జరుగుతున్న పట్టించుకోలేదని ఆరోపించారు. అందరిని సమదృష్టితో చూడాల్సిన అధికారులు ప్రత్యేకించి కొందరిపై కక్ష సాధింపులకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు వెలువెత్తుతున్నాయి.

అసంఘటిత కార్మికుల ధర్నా

విశాలాంధ్ర - వెలుగోడు: మండలంలోని తహశీల్దార్ కార్యాలయం దగ్గర వెలుగోడు మండల అసంఘటిత కార్మికుల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ధర్నా నిర్వహించడం జరిగినది. మండల ఉపాధ్యక్షులు వెంకటయ్య అధ్యక్షతన జరిగిన ధర్నాను ఉద్దేశించి సిఐటియు మండల అధ్యక్షులు వి.నాగమోహన్, మండల నాయకులు మహమ్మద్ రఫీ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పెట్టుబడిదారుల పారిశ్రామికవేత్తల సంక్షేమం కోసం తీసుకుని వచ్చిన నాలుగు లేబర్ కోట్లను రద్దు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు కిషోర్ కృష్ణ బాష, వెంకటసుబ్బయ్య, రామ్ తుల్లా ఖాదర్, వలీ, మూర్తి చావలి, మోదిన్ నవి, రసూల్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - డోన్ రూరల్: కేంద్ర కార్మిక సంఘాలుతో పాటు ఈ నెల 20వ ఏఐటియుసి తలపెట్టిన దేశవ్యాప్త సారథిక సమ్మె దేశంలో పరిమాణాలు వల్ల జూలై 9 నాటికి వాయిదా పడింది. స్థానిక పాత బస్టాండ్ గాంధీ చౌక్ నందు ఏఐటీయూసీ అధ్యక్ష కార్యదర్శుల అన్వర్ అబ్బాస్ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నంద్యాల జిల్లా ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి సుంకయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 44 చట్టాలను నాలుగు నల్ల చట్టాలుగా మార్చడం కేంద్ర ప్రభుత్వానికి తగదని కేంద్ర ప్రభుత్వానికి హెచ్చరించారు. హమాలి యూనియన్ నాయకులు కృష్ణ, ఆటో యూనియన్ నాయకులు మస్తాన్, తదితర హమాలీ ఆటో కార్మికులు పాల్గొన్నారు.

కౌలు రైతులకు గుర్తింపు కార్డు తప్పనిసరి

విశాలాంధ్ర - చాగలమర్రి: కౌలు రైతులకు గుర్తింపు కార్డు తప్పనిసరి అని మండల వ్యవసాయాధికారి రంగనేతాజీ తెలిపారు. మండలంలోని మద్దూరు, కౌలుములపేట, కదిరిపురం గ్రామాలలో మంగళవారం పంటసాగు హక్కు పత్రాలపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కౌలు రైతులు కౌలుకార్డు పొందేందుకు, పంటసాగు హక్కు పత్రాలను పొందేందుకు రైతులు ఎలాంటి పత్రాలను తీసుకురావాలని వివరించారు. కౌలుకార్డు పొందిన రైతులకు బ్యాంకు రుణం కూడా పొందవచ్చని, పొలం యజమానికి ఎలాంటి ఇబ్బంది లేకుండా ఉంటుందని తెలిపారు. పంట సాగు హక్కు పత్రాలకై కౌలు రైతులు వారి ఆధార్, పొలం పాసు పుస్తకం, భూ యజమాని ఆధార్, పొలం కౌలు అగ్రిమెంట్ ఇచ్చి పొందవచ్చని తెలిపారు. గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

మీడియా కన్వీనర్‌గా మంత్రి ఎన్ఎండీ ఫరూక్

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : కడపలో జరుగు మహానాడు 2025 కమిటీలను టీడీపీ జాతీయ అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు మహానాడు కమిటీలను ప్రకటించారు. అందులో పత్రిక, మీడియా, సోషల్ మీడియా కమిటీ కన్వీనర్‌గా మంత్రి ఎన్ఎండి ఫరూక్‌ను ప్రకటించారు.



ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ మహానాడులో జరిగే కార్యక్రమాలను, మహానాడులో జరిగే తీర్మానాలు, అధ్యక్షుల వారి ప్రసంగాలు, ముఖ్య నాయకుల సమావేశాలు, మహానాడులో జరిగే తీర్మానాలను మీడియాకు ఎప్పటికప్పుడు అందించడం జరుగుతుందని, ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియాలో మహానాడు వార్తలను కవర్ చేసేందుకు మీడియా మిత్రులు సహకరించాలని కోరారు.

మండలానికి 215 క్వింటాళ్ల జీలుగ విత్తనాల కేటాయింపు

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ: ఆళ్లగడ్డ మండలానికి సంబంధించి ప్రభుత్వం 215 క్వింటాళ్ల జీలుగ విత్తనాలను కేటాయించడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి కిషోర్ కుమార్ రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ 50శాతం సబ్సిడీతో రైతులకు ఈ విత్తనాలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. జీలుగ విత్తనాల పూర్తి ధర క్వింటానికి రూ.12,300 కాగా రైతుకు 50శాతం సబ్సిడీ పోగా క్వింటానికి రూ.6150 ధరతో ఇవ్వడం జరుగుతుందన్నారు. కేజీ జీలుగు విత్తనాలు రూ .123 కాగా పొగా రూ.61.50కు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఒక ఎకరానికి 10 కిలోల చొప్పున 5 ఎకరాలకు 50 కిలోల వరకు జీలుగ విత్తనాలను ప్రతి రైతుకు సబ్సిడీ కింద ఇవ్వడం జరుగుతుందన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

లేబర్ కోడ్‌లు రద్దు చేయాలి

భగత్‌సింగ్ జాతీయ ఉపాధి హామీ చట్టం కోసం పోరాడుతాం

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు: దేశంలో 60 శాతం ఉన్న యువతకు ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా భగత్ సింగ్ ఉపాధి చట్టం కోసం ఏఐవైఎఫ్ భవిష్యత్తు పోరాటాలకు 17వ జాతీయ మహాసభలు తీర్మానం చేయడం జరిగిందని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాసులు తెలిపారు. మంగళవారం సీఆర్ భవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో తిరుపతిలో జరిగిన ఏఐవైఎఫ్ 17వ జాతీయ మహాసభల తీర్మానాలు భవిష్యత్ ఉద్యమ కార్యచరణ ఆయన వివరించారు. దేశంలో, రాష్ట్రంలో యువత ప్రధానంగా నిరుద్యోగ సమస్య ఎదుర్కొంటుంది అని ఉద్యోగ ఉపాధి కల్పించాల్సిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్ సంస్థలకు ఊడిగం చేసే పనిలో ఉన్నారు తప్ప యువత గురించి ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు. యువత ఉపాధి హక్కుల కోసం సమరశీల పోరాటాలకి ఏఐవైఎఫ్ జాతీయ మహాసభలు పిలుపు ఇవ్వడం జరిగిందన్నారు. ఆంధ్రప్రదేశ్ కు విభజన హామీల భాగమైన కడప స్టీల్ ప్లాంట్ పరిశ్రమను ఏర్పాటు కోసం, విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపాలని ఉద్యమాల కొనసాగిస్తామన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఆర్ఎస్ఎస్ విధానాలను అమలు సమాజంలో విభజన కొనసా గిస్తూ రాష్ట్రాలకు, రాష్ట్రాలకు, మతాల మధ్య చిచ్చు పెడుతుందన్నారు. భారతదేశం భిన్నత్వంలో ఏకత్వం కలిగి ఉందని అన్ని మతాల మధ్య సోదర భావం ఉండాలని ఈ భావాన్ని మరింత పెంపొందించేందుకు ఏఐవైఎఫ్ కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ సంస్థలకు అప్పజెప్తూ యువతకు ఉపాధిని దూరం చేస్తుందని కావున ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు అమలు చేయాలని ఏఐవైఎఫ్ డిమాండ్ చేస్తుందన్నారు. భగత్ సింగ్ ఉపాధి హామీ చట్టం కోసం దేశవ్యాప్తంగా కాశీ నుండి కన్యాకుమారి వరకు రెండవసారి లాంగ్ మార్చ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. యువకులందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఏఐవైఎఫ్ నగర అధ్యక్ష కార్యదర్శులు నాగరాజు, బీసన్న, నగర ఆఫీస్ బేరర్స్ చంటి, కృష్ణ, శ్రీకాంత్, శివ తదితరులు ఉన్నారు.

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : కేంద్ర కార్మిక సంఘాలు తలపెట్టిన దేశ వ్యాప్తంగా భాగంగా లేబర్ కోడ్లను రద్దు చేయాలని, రైతుల పండించిన పంటకు కనీస మద్దతు ధర చట్టం చేయాలని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి నిధులు కేటాయించాలని కోరుతూ కేంద్రకార్మికసంఘాలు, రైతు సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం కేంద్రకార్మికసంఘాలు, రైతుసంఘాల పిలుపు మేరకు నిరసన ప్రదర్శన చేపట్టారు. నగరంలోని జిల్లా పరిషత్ నుండి కలెక్టర్ కార్యాలయం వరకు కేంద్ర కార్మిక సంఘాలు రైతు వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఏఐటీయూసీ నగర కార్యదర్శి జి.చంద్రశేఖర్, సిఐటియు ఓల్డ్ టౌన్ కార్యదర్శి విజయ్ అధ్యక్షత వహించారు. ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి జె.లలితమ్మ, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.మునెప్ప మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ తీసుకొచ్చిన లేబర్ కోడ్‌ల వలన కార్మిక వర్గం కనీస వేతనం ఉద్యోగ భద్రత ఎనిమిది గంటల పని విధానం సమ్మె హక్కు కోల్పోయేటువంటి పరిస్థితి ఏర్పడిందన్నారు. తక్షణమే లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో పనిచేసే స్కీం వర్కర్లను గౌరవ వేతనం పేరుతో వారి శ్రమను దోచుకుంటున్నారని తక్షణమే ఆశ, అంగనవాడి, మధ్యాహ్న భోజనం కార్మికులు, స్కూల్ ఆయాలను స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కార్మిక చట్టాల ప్రకారం కనీస వేతనం, పిఎఫ్, ఈఎస్ఐ సమాన పనికి సమాన వేతనం గ్రాజిటీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు పిఎస్. రాధాకృష్ణ మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థల ప్రవేటీకరణ పేరుతో దేశ సంపదను కార్పొరేట్లకు అప్పజెప్పాలని ప్రయత్నం చేస్తుందని, తక్షణమే ప్రభుత్వ రంగ సంస్థలను ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలని వారు డిమాండ్ చేశారు. రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కె.జగన్నాథం మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నల్ల చట్టాలను రద్దు చేస్తానని, స్వామినాథన్ సిఫారసులు అమలు చేస్తానని, రైతుల పండించిన పంటలకు కనీసం మద్దతు ధర చట్టాన్ని చేస్తామని చెప్పి మాట తప్పడని వారు విమర్శించారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి నారాయణ మాట్లాడుతూ పేదరిక నిర్మూలన కొరకు చేపట్టిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి 200 రోజులు పని దినాలు చేసి రోజు కూలి రూ.600 పెంచాలని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు సుంకన్న ఐఎఫ్టియు జిల్లా నాయకులు సురేష్ నాయక్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వెంకటస్వామి, మహేష్, ఏఐటీయూసీ నగర డిప్యూటీ కార్యదర్శి టి.రామాంజనేయులు, ఈశ్వర్, నల్లన్న, మహేష్, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకురాలు రమజాభీ, రేణుక, రాము, నాగరాజు, రైతు జిల్లా సహాయ కార్యదర్శిడి శ్రీనివాసరావు, సిఐటియు నగర నాయకులు నరసింహులు, సాయిబాబా, అబ్దుల్లా, ప్రభాకర్, ఐఎఫ్‌టీయూ నాయకులు రాజు తదితరులు పాల్గొన్నారు.

అప్పుల బాధ తాళలేక రైతు ఆత్మహత్య

విశాలాంధ్ర-గూడూరు: మండలంలోని మునగాల గ్రామంలో చాకలి రంగన్న (40) అనే రైతు అప్పుల బాధ తాళలేక ఆత్మహత్య చేసుకుని మృతి చెందారు. కుటుంబ సభ్యులు, పోలీసులు వివరాల ప్రకారం మునగాల గ్రామానికి చెందిన చాగల రంగన్న వ్యవసాయంతో పాటు కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. తనకున్న ఎకరం పొలంతో పాటు 5 ఎకరాలు కౌలుకు తీసుకొని సాగు చేస్తున్నాడు. గత మూడేళ్లుగా దిగుబడి తగ్గి, కొద్దిపాటి పంట ఉత్పత్తులకు మద్దతు ధర లభించకపోవడంతో రూ.12 లక్షల దాకా అప్పులు చేసినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. వ్యవసాయానికి చేసిన అప్పులు తీర్చలేమోనని మనస్థాపానికి గురై మంగళవారం మధ్యాహ్నం పొలం వద్ద పురుగుల మందు ఆత్మహత్య చేసుకున్నారు. మృతునికి భార్య, ఇద్దరు కూతుళ్లు ఒక కుమారుడు ఉన్నారు. మృతిని భార్య సునీత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తిమ్మప్ప తెలిపారు.

జూలై 2 నుంచి విమాన సర్వీసులు : మంత్రి

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : కర్నూలు నుండి విజయవాడకు జులై 2వ తేదీ నుండి విమాన సౌకర్యం ప్రారంభమవుతుందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతానికి సోమవారం, బుధవారం, శుక్రవారాల్లో ఈ సర్వీసు నడుస్తుందన్నారు. త్వరలో ప్రతి రోజూ ఈ విమాన సర్వీసు నడుపుతామని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు చెప్పినట్లు మంత్రి టీజీ భరత్ తెలిపారు. కర్నూలు నుండి విజయవాడకు విమాన సర్వీసు అందుబా టులోకి రావడం శుభపరిణామం అన్నారు. ఓర్వకల్లు పారిశ్రామికాభి వృద్ధిలో విమాన సర్వీసు ఎంతో కీలకమన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మో హన్ నాయుడును పలుమార్లు కలిసి ఈ విషయంపై చర్చించి నట్లు ఆయన గుర్తుచేశారు. అడిగిన వెంటనే దీనిపై స్పందించి విమాన సర్వీసు అందుబాటులోకి తీసుకువచ్చిన కేంద్ర మంత్రికి కర్నూలు జిల్లా ప్రజల తరుపున మంత్రి టీజీ భరత్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

సిబ్బంది సమయపాలన పాటించాలి

విశాలాంధ్ర - కర్నూలు సిటీ: సచివాలయ సిబ్బంది తప్పనిసరిగా సమయపాలన పాటించాలని, విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు ఆదేశించారు. మంగళవారం ఆయన బి.క్యాంపు 56వ, అరోర నగర్ 57వ సచివాలయాలను అకస్మిక తనిఖీ చేశారు. 56వ సచివాలయంలో విఆర్ఓ, ప్లానింగ్ కార్యదర్శులు అందుబాటులో లేకపోవడం, ఎక్కడికి వెళ్ళారో మూమెంట్ రిజిస్టర్‌లో నమోదు చేయకపోవడంతో కమిషనర్ ఆగ్రహం వ్యక్తంచేశారు. వెంటనే వారికి షోకాజ్ నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సచివాలయ కార్యదర్శులు జవాబుదారీతనంతో పనిచేయాలని, ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. సచివాలయానికి వచ్చే ప్రజలను పదేపదే తిప్పుకోకుండా, వారి మెప్పు పొందేలా విధులు నిర్వహించాలన్నారు. ప్రజలు వచ్చినప్పుడు సంబంధింత కార్యదర్శి సెలవులో ఉంటే ఇన్‌చార్జ్ కార్యదర్శి ఆ బాధ్యతను తీసుకోని ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని చెప్పారు. ప్రతినెలా మూడో శనివారం స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని ప్రతి సచివాలయ పరిధిలో పక్కాగా చేపట్టాలని, సచివాలయాన్ని శుభ్రంగా ఉంచుకోవాలన్నారు.

వృద్ధులకు అన్నదానం

విశాలాంధ్ర-పత్తికొండ: పట్టణంలోని శారద వృద్ధాశ్రమంలో జూనియర్ ఎన్టీఆర్ 42వ జన్మదినంసందర్భంగా వృద్ధులకు ఆయన అభిమానులు అన్నదాన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా జూనియర్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షులు బి.టి.పవన్ కుమార్ మాట్లా డుతూ తమ అభిమాన సినీ నటుడు జూనియర్ ఎన్టీఆర్ జన్మదినం సందర్భంగా వృద్ధాశ్రమంలో ఉన్న వృద్ధులకు అన్నదానం చేయడం సంతోషంగా ఉందన్నారు. పుట్టినరోజు వేడుకల పేరుతో అనవసరమైన ఖర్చులు పెట్టడం మానుకొని సమాజంలో ఏ ఆసరా లేని అనాధలు, వృద్ధులకు తమవంతు చేయూతనిచ్చి, సేవా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు వినయ్ గౌడ్, శివ, రాజు, సాయి, చక్రి, రామచంద్ర, హరి, సురేంద్ర, మహేష్, నవీన్, మధు తదితరులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో ఇంటర్ విద్యార్థిమృతి

విశాలాంధ్ర - సి.బెళగల్. విద్యుత్ షాక్ తగిలి ఇంటర్ చదివిన విద్యార్థి మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని పోలకల్ గ్రామానికి చెందిన ఇంటర్ విద్యార్థి నాగరాజు (17) విద్యుత్ షాక్ తగిలి మృత్యువాత పడ్డాడు. బ్రాహ్మణ దొడ్డిలో బంధువులు కరెంట్ పని చేయిస్తుండగా అక్కడ నిలబడి చూస్తూ ఉన్న నాగరాజుపై ప్రక్క విద్యుత్ లైన్‌వైర్‌పడి షాక్ తగిలి కోమాలోకి వెళ్ళాడు. వెంటనే గూడూరులోని ప్రైవేట్ ఆసుపత్రిలో చూపించగా అక్కడ కర్నూలు ప్రభుత్వసు పత్రికి వెళ్లాలని సూచించడంతో తీసుకువెళ్తుండగా కోలుకోలేక ఇంతలో శ్వాస విడిచాడు. ఒక్కగానొక్క కుమారుడు ఉన్నత చదువులు చదువుతాడని, కుటుంబానికి అండగా ఉంటాడని ఆశించిన కొడుకు తిరిగిరాని లోకాలకు వెళ్లగా కుటుంబం శోకసంద్రంలోకి వెళ్ళింది. గతంలోను తల్లి మరణించిందని, ఇద్దరూ కూతుళ్లు, ఒక్కగానొక్క కుమారుడే లోకమని రోదిస్తున్న తీరు వర్ణణాతీతం.

అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి : జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : జూన్ 21న అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం, ఈ నెల 21 నుండి జూన్ 21 వరకు నిర్వహించనున్న యోగాంధ్ర క్యాంపెయిన్ ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జూన్ 21వ తేదీన అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని పెద్ద ఎత్తున నిర్వహించాలని, అందుకు అనువైన స్థలాన్ని గుర్తించాలని కర్నూలు మున్సిపల్ కమిషనర్, అడిషనల్ ఎస్పీని ఆదేశించారు. జూన్ 21న యోగా దినోత్సవం సందర్భంగా ఈ నెల 21వ తేది నుండి జూన్ 21వ తేది వరకు యోగాంధ్ర క్యాంపెయిన్ కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. అందులో భాగంగా ఈ నెల 21న జిల్లా స్థాయిలో కర్టెన్ రైజర్ కార్యక్రమాన్ని నిర్వహించాలని, అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్, డిఎంహెచ్‌ఓను ఆదేశించారు. యోగాంధ్ర క్యాంపెయిన్‌లో భాగంగా యోగా శిక్షకులకు శిక్షణ, ప్రజల్లో అవగాహన ముఖ్యాంశాలుగా ఉన్నాయన్నారు. శిక్షణ కోసం మండలానికి ఒక ట్రైనర్ ఆఫ్ ట్రైనర్‌లను, అర్బన్‌లో 4 వార్డులకు కలిపి ఒక ట్రైనర్ ఆఫ్ ట్రైనర్‌లను గుర్తించి, జాబితాను సాయంత్రానికి ఇవ్వాలని కలెక్టర్ డిఎస్డిఓను ఆదేశించారు. ఈ నెల 21 నుండి 27 వరకు గుర్తించిన ట్రైనర్ ఆఫ్ ట్రైనర్‌లకు జిల్లా స్థాయిలో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. మండల స్థాయిలో మాస్టర్ ట్రైనర్ లకు మే 28 నుండి జూన్ 3 వరకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. సమావేశంలో జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, అదనపు ఎస్పీ హుస్సేన్ పీరా, కర్నూలు మున్సిపల్ కమిషనర్ రవీంద్ర బాబు, జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, డిఎమ్హెచ్ఓ డా.శాంతి కళ, డిఆర్డిఏ పిడి రమణా రెడ్డి, మెప్మా పిడి నాగశివ లీల, యోగా అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

టీడీపీ నిర్లక్ష్యంతో వైఎస్సార్ హెల్త్ క్లినిక్స్ మూసివేత

విశాలాంధ్ర - నందవరం: టిడిపి నిర్లక్ష్యంగా వైఎస్సార్ హెల్త్ క్లినిక్స్ మూసి వేయడం జరిగిందని వైసీపీ రాష్ట్ర బిసి సెల్ సంయుక్త కార్యదర్శి వీరుపాక్షి రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గ్రామీణ ప్రజలకు నేరుగా, తక్షణ ఆరోగ్య సేవలు అందించాలనే మహత్తర ఆవశ్యకతను గుర్తించి, మాజీ సియం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి 2019-20లో చేపట్టిన విలేజ్ హెల్త్ క్లినిక్స్ లు ఏపీలో ఆరోగ్య రంగంలో సంచలనమైన మార్పులను తీసుకువచ్చిందన్నారు. 14 రకాల ప్రాథమిక ఆరోగ్య పరీక్షలు, చికిత్సలు, ఇందులో బీపీ, షుగర్, టిబి స్క్రీనింగ్, రక్త పరీక్షలు, మాతృశిశు సంరక్షణ, టీకాలు, ఆహార సూచనలు, మలేరియా నిర్ధారణలు ఉన్నాయన్నారు. ఇప్పటికైన కూటమి ప్రభుత్వం గ్రామీణ హెల్త్ క్లినిక్లను పునర్ ప్రారంభించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఉపాధ్యక్షులు రాఘవరెడ్డి, మల్లికార్జున, భీముడు, హుస్సేని తదితరులు పాల్గొన్నారు.

కర్నూలు టూ విజయవాడ విమాన సర్వీసులు

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు కృషితో కర్నూలు టూ విజయవాడ విమాన సర్వీసులు త్వరలో నే ప్రారంభం కానున్నాయి. విజయవాడకు విమాన సౌకర్యంపై ఎంపీ నాగరాజు ఢిల్లీలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుని పలు మార్లు విన్నవించుకున్నారు. తాజాగా ఈ నెల 16వ తేదీన జిల్లాకు వచ్చిన మంత్రికి ఇదే విషయంపై వినతిపత్రం సమర్పించారు. దీనిపై వెంటనే స్పందించిన మంత్రి రామ్మోహన్ నాయుడు త్వరలోనే విమాన సర్వీసు ను ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. ఈ మేరకు మంగళవారం మంత్రి స్వయంగా ఎం.పి కి ఫోన్ చేసి జులై 2 వ తేదీ నుంచి కర్నూలు టూ విజయవాడకు విమాన సర్వీసులు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. దీంతో మంత్రి రామ్మోహన్ నాయుడికి ఎంపీ కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నో ఏళ్లుగా ఉన్న విజయవాడ విమాన సర్వీసు కళను ఎంపీ సాకారం చేయడంతో జిల్లా వాసులు ఆనందం వ్యక్తం చేశారు.

రీ సర్వే పకడ్బందీగా నిర్వహించాలి

విశాలాంధ్ర - పెద్దకడబూరు: రీ సర్వే పనులను పకడ్బందీగా నిర్వహించాలని ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం మండల పరిధిలోని చిన్నతుంబలం గ్రామంలో జరుగుతున్న సర్వే పనులను సబ్ కలెక్టర్ పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ మండలంలో చాలా భూ సమస్యలు ఉన్నాయని తెలిపారు. భూములను రీ సర్వే చేయడం వల్ల వంద శాతం పరిష్కారం అవుతాయన్నారు. రైతులకు ఏవైనా సందేహాలు ఉంటే తమ దృష్టికి తీసుకో రావాలని కోరారు. తహశీల్దార్ గీతా ప్రియదర్శిని, డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్ శ్రీనివాసరాజు, రీసర్వే డిప్యూటీ తహసీల్దార్ లలిత కుమారి పాల్గొన్నారు.

కొలతల ప్రకారము పనిచేసి సరైన వేతనం పొందాలి

విశాలాంధ్ర - సి.బెళగల్: మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేసే ప్రతి ఒక్క కూలీ కొలతల ప్రకారం పనిచేసి సరైన వేతనం పొందాలని ఏపీడి అల్లిపీరా అన్నారు. మంగళవారం మండల పరిధిలోని బ్రాహ్మణ దొడ్డి గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఏపీడి అల్లిపీరా పరిశీలించి కూలీలతో మాట్లాడుతూ పని జరుగుతున్న వివరాలను అడిగి తెలుసుకోవడం జరిగింది. ప్రతి ఒక్కరు కొలతల ప్రకారం పనిచేసి, రూ.307 కూలి పొందాలని, పొలము ఉన్న ప్రతి రైతు, పండ్ల తోటలు పెంచుకోవాలని, పొలములో ఫారం పాండ్స్ గుంతలు తీయించు కోవాలని చెప్పడం జరిగింది. అనంతరం సచివాలయంలో ఫీల్డ్ అసిస్టెంట్ పై గ్రామస్తులు చేసిన ఫిర్యాదు పై విచారణ చేయడం జరిగింది, తదుపరి ఎంపిడిఓ ఆఫీసులో ఏ పి ఓ రామన్న జేఈఈ రంగస్వామి టెక్నికల్ అసిస్టెంట్స్, కంప్యూటర్ ఆపరేటర్లతో, లేబర్ రిపోర్టు, జనరేట్ చేసిన పని దినాలు, ఫారం పాండ్స్, హార్టికల్చర్, కంపోస్ట్ పిట్స్ తదితర అంశాల పైన గ్రామపంచాయతీ వారిగా, టెక్నికల్ అసిస్టెంట్ వారిగా, రివ్యూ చేయడం జరిగింది.

పూలచింత గ్రామాభివృద్ధిలో తోడ్పాటు అందిస్తాం

విశాలాంధ్ర - నందవరం: పూలచింత గ్రామాభివృద్ధిలో తోడ్పాటు అందిస్తానని ఎమ్మెల్యే డాక్టర్ జయ నాగేశ్వర రెడ్డి హామీ ఇచ్చారని టిడిపి సీనియర్ నాయకులు, సర్పంచ్ బండే గురుస్వామి తెలిపారు. మంగళవారం అయినా ఎమ్మెల్యే బివిజేను ఆయన స్వగృహం కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో నూతన చర్చి నిర్మాణానికి స్థల సేకరణ చేయాలని కోరగా, అతి త్వరలోనే స్థలాన్ని చూపిస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు బండే గురుస్వామి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

డిగ్రీ పరీక్షల్లో ఒకరు డిబార్

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్: రాయలసీమ యూనివర్సిటీ పరిధిలో ఉన్న డిగ్రీ కళాశాలలో పరీక్షల కోసం రెండు సెమిస్టర్ దరఖాస్తు 2378 గాను 2135 పరీక్షలు రాశారని, ఆరో సెమిస్టర్101 దరఖాస్తు చేసుకోగా 79 విద్యార్థులు పరీక్ష హాజరైనట్లు ఎగ్జామినేషన్ అధికారి వెంకటేశ్వర్లు సోమవారం తెలిపారు. ఈ పరీక్షల నిర్వహణలో పకడ్బందీగా ఏర్పాటు చేశామన్నారు. ఒక విద్యార్థి మాల్ ప్రాక్టీస్ కింద కేసు నమోదు చేసినట్లు వారు తెలిపారు.

నీటిని వృథా చేస్తే కుళాయి కనెక్షన్ కట్

విశాలాంధ్ర - కర్నూలు సిటీ: నగరంలోని ఎవరైనా తాగునీటిని వృథా చేస్తే సంబంధిత గృహ, వాణిజ్య సముదాయ కొళాయి కనెక్షన్‌ను కట్ చేయాలని నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన బాపూజీ నగర్, పాత బస్టాండ్, సి.క్యాంపు రైతు బజార్ ప్రాంతాల్లో పర్యటించారు. బాపూజీ నగర్ నందు డ్రైనేజీ కాలువలో మురుగునీరు ప్రవాహం అధికంగా ఉండటంతో సిల్ట్ తొలగింపునకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, సంబంధిత ఇంజనీరింగ్ అధికారులతో సమన్వయం చేసుకొని సమస్యను పరిష్కరించాలని హెల్త్ ఆఫీసర్ ను ఆదేశించారు. అదే ప్రాంతంలో కొందరు తాగునీటిని వృథా చేస్తుండడాన్ని గమనించిన కమిషనర్ స్థానిక ప్రజలకు నీటిని సక్రమంగా వాడుకోవాలసిన ఆవశ్యకతను వివరించారు. ఎవరైతే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ త్రాగు నీటిని వృథా చేస్తారో, అట్టి వారి కొళాయి కనెక్షన్ కట్ చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లా డుతూ నగరంలో తాగునీటి ఎద్దడి ఏర్పడకుండా పకడ్బందీ చర్యలు తీసుకున్నామని, అయితే కొంత మంది విలువైన త్రాగు నీటిని రోడ్లు కడగటానికి, వాహనాలు కడగటానికి వాడుతూ తాగునీటిని దుర్వినియోగం చేయడం సమంజసం కాదన్నారు. తాగునీటిని పొదుపుగా వాడుకుంటూ నగరంలోని మిగిలిన ప్రజల త్రాగు నీటి అవసరాలకు నీరు అందు బాటులో ఉండుటకు సహకరించాలని కోరినారు. కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, తనిఖీ దారులు వలి, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

వలసల నివారణనే ఉపాధి లక్ష్యం: ఏపీడీ పకీరప్ప

విశాలాంధ్ర - చిప్పగిరి : గ్రామీణ ప్రాంతాలలో వలసలు నివారణే లక్ష్యంగా జాతీయ గ్రామీణ ఉపాధి పనులు కల్పించడం జరుగుతుందని ఉపాధి హామీ ఏపీడి పకీరప్ప అన్నారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం నందు మండల ఉపాధి హామీ ఏపీవో జుబేర్ అహ్మద్ ఆధ్వర్యంలో ఉపాధి పనులపై సమీక్ష సమావేశమును నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీడి పక్కిరప్ప మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో అడిగిన ప్రతి ఒక్కరికి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పనులు కల్పించడం జరుగుతుందని గ్రామాలలో ఏ ఏ పనులు చేపట్టాలనే దానిపై సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. పనులు కోరిన ప్రతి కుటుంబానికి వంద రోజులు పనులు కల్పించాలని, మండల కేంద్రమైన చిప్పగిరి తో పాటు మండల పరిధిలోని ప్రతి ఒక్క గ్రామంలో ఉపాధి పథకం ద్వారా పనులు కల్పించాలని, ప్రభుత్వం నిర్దేశించిన కొలతల ప్రకారం పనుల్లో క్వాలిటీ ఉండే విధంగా కూలీలతో పనులు చేయించాలని, గ్రామాల్లో ప్రజలు వలసలు వెళ్లకుండా ఉపాధి పనులు కల్పించాలన్నారు. గ్రామానికి 20 ఫారం ఫండ్ చేయించాలని, పండ్లు మొక్కలు పెంపకంపై ఆర్టికల్చర్ రైతులకు అవగాహన కల్పించి పండ్ల మొక్కలను పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన తెలియజేశారు. ఇప్పటివరకు పెండింగ్ లో ఉన్న బిల్లులను త్వరలో వారి వారి ఖాతాలకు జమ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి అల్లా బకాష్, యుఆర్‌డి బాలన్న, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

లేబర్ కోడ్‌లు రద్దు చేయాలి

విశాలాంధ్ర - మంత్రాలయం: మంత్రా లయంలోని ఐసిడిఎస్ ఆఫీసు నుండి రాఘవేంద్ర సర్కిల్ వరకు నిరసన, ర్యాలీ నిర్వహించడం జరిగింది. లేబర్ కోడ్స్ అమలు జరిగితే కార్మికులు కట్టు బానిసలుగా మారే ప్రమాదం ఉందని సిఐటియు నాయకుడు జయరాజ్ అన్నారు. సిఐటియు కార్యకర్తలు ఎస్ వీరేష్, ఆంధ్రయ్య, అంజి, ప్రాణేష్, ఏఐవైఎఫ్ నాయకులు రాజు, సిపిఐ నాయకులు లక్ష్మన్న పాల్గొన్నారు.

విశాలాంధ్ర-అలూరు : కేంద్ర కార్మిక సంఘాల సార్వత్రిక సమ్మెను ఏఐటియుసి, సిఐటియు, కార్మిక సంఘాలు మంగళవారం కార్మిక సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ సర్కిల్లో సార్వతిక సమ్మె నిర్వహించారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భూపేష్, సిఐటియు జిల్లా నాయకులు నారాయణస్వామి మాట్లాడారు. సిపిఐ రామాంజనేయులు, రైతు సంఘం నాయకులు లక్ష్మీకాంత్ రెడ్డి, చాపల గోపాల్ సిపిఎం మండల కార్యదర్శి శాకీర్, విఠల్, హమాలీ సంఘం నాయకులు గోవింద్, తిమ్మప్ప ఈరన్నలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు: నరేంద్ర మోడీ సర్కార్ అవలం బిస్తున్న కార్మిక, కర్షక, రైతాంగ హక్కులను కాల రాస్తే కేంద్ర ప్రభుత్వానికి గుణపాఠం తప్పదని ఏఐటియుసి ఆధ్వర్యంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విధానాలకు వ్యతిరేకంగా సోమప్ప సర్కిల్ నందు మంగళవారం ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఏఐటీయూసీ తాలూకా అధ్యక్షుడు వీరేష్, తాలూకా ఉపాధ్యక్షుడు అమాలి వీరేష్‌లు మాటాడారు. ఏఐటీయూసీ నాయకులు నరసింహులు, వెంకటేష్, నాగేంద్ర, షరీఫ్, ఇస్మాయిల్, గోపాల్, హరి, నరసప్ప, సమీయుల్లా, రాజీవ్, నాగరాజు, హనుమంతు, జబ్బర్, మాలిక్ పాల్గొన్నారు.

విశాలాంధ్ర - ఆస్పరి : కార్మిక వ్య తిరేక నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని సిపిఐ మండల కార్యదర్శి విరుపాక్షి, ఏఐటీయూసీ తాలూక అధ్యక్షులు కృష్ణమూర్తిలు డిమాండ్ చేశారు. మంగళవారం దేశవ్యాప్త సమ్మెలో భాగంగా స్థానిక అంబేద్కర్ సర్కిల్లో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కార్మికులు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మండల గౌరవ అధ్యక్షులు హనుమంతు, సిపిఐ సీనియర్ నాయకులు ఉరుకుందప్ప. రైతు సంఘం నాయకుడు రంగప్ప, ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ మండల అధ్యక్షురాలు రూతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-పత్తికొండ: కార్మిక చట్టాలను పరిరక్షించుకుందాం అని ఏఐటీయూసీ జిల్లా డిప్యూటీ కార్యదర్శి ఎన్.కృష్ణయ్య, సిఐటియు జిల్లా నాయకులు వెంకటేశ్వర రెడ్డిలు పిలుపునిచ్చారు. మంగళవారం ఏఐటియుసి, సిఐటియు ఆధ్వర్యంలో అంబేద్కర్ సర్కిల్ కూడలిలో కార్మికుల హక్కులను పరిరక్షించాలని కోరుతూ ధర్నా నిర్వహించారు. ఏఐటియుసి నియోజకవర్గ అధ్యక్షులు నెట్టికంటయ్య, సిఐటియు మండల అధ్యక్షులు గోపాల్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఐ తుగ్గలి మండల కార్యదర్శి సుల్తాన్, జిల్లా సమితి సభ్యులు కారన్న, ఏఐటీయూసీ నాయకులు గుండు బాష, చంద్రశేఖర్, నాగరాజు, సోమశేఖర్, రమేష్, సిఐటియు నాయకులు పాల్గొన్నారు.

ఆదోనిలో..

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర కర్నూలు/నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, బుధవారం 21, మే 2025

మస్జీద్ ఏ తౌహీద్ ప్రారంభోత్సవంలో టీడీపీ జిల్లా కార్యదర్శి

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : పట్టణంలోని బాలాజీ కాంప్లెక్స్ మారుతీ టౌన్ షిప్ ఎదురుగా నిర్మించిన నూతన తౌహీద్ మస్జీద్ ప్రారంభోత్సవంలో టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఫిరోజ్ మాట్లాడుతూ టీడీపీ ముస్లింల సంక్షేమం కొరకు కట్టుబడి ఉందని, వివిధ సంక్షేమ పథకాలను ప్రారంభించి ముస్లింల సంక్షేమం, ఉపాధి కల్పన కొరకు కృషి చేస్తున్నామన్నారు. తౌహిద్ మస్జీద్ నందు ప్రేయర్ హాల్, లైబ్రరీ, దావసెంటర్‌తో కూడిన అత్యాధునిక హంగులతో ప్రారంభించబడిన ఈ మస్జీద్ ద్వార ఎంతో మంది ముస్లిం సోదరులు ఇస్లామిక్ విద్యను అభ్యసించేలా నిర్వాహకులు కృషి చేయాలన్నారు. మస్జీద్ కు వెళ్లేందుకు రోడ్డు మార్గం లేనందున మంత్రి ఫరూక్ దృష్టికి తీసుకు వెళ్ళి త్వరలో రోడ్డు వేస్తామన్నారు. అనంతరం సమ్మర్ క్యాంపు పూర్తి చేసుకున్న విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో తౌహిద్ మస్జీద్ కమిటీ సభ్యులు, నంద్యాల అహలే హదీస్ నాయకులు,కౌన్సిలర్ ఖండే శ్యాం సుందర్ లాల్, ఇస్లామిక్ విద్యావేత్తలు,ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

పదవులు అనుభవిస్తూ అభివృద్ధి మరచిన కోట్ల, కేఈ కుటుంబాలు

విశాలాంధ్ర - డోన్ రూరల్: అభివృద్ధి గురించి కోట్ల, కేఈ కుటుంబాలే మాట్లాడాలని రాష్ట్ర మాజీ మీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు అన్నారు. ఉన్నత పదవులు అనుభవించి నియోజక వర్గ అభివృద్ధి మరచారని, ఇది క్షమించ రాని ద్రోహం అని కోట్ల, కేఈ కుటుంబాలపై నిప్పులు చెరి రిగారు. స్థానిక వైసీపీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ అధికారంలో ఉన్నా లేకున్నా ప్రజల కోసం పాటుపడేది రాష్ట్ర మాజీ ఆర్థిక మంత్రి బుగ్గన మాత్రమేనని చెప్పారు. నియో జకవర్గంలోని అన్ని చెరువులకు నీరు అందించిన ఘనత బుగ్గన రాజారెడ్డికి దక్కుతుందన్నారు. నియోజక వర్గంలో వైద్యశాలలు, విద్యాలయాలు భవనాల నిర్మాణాలను ప్రజలకు అంకితమిచ్చిన భవన నిర్మాత బుగ్గన రాజారెడ్డి అని కొనియాడారు.

పార్టీలు మారడంలో బ్రాండ్, అంబాసిడర్ వలసల: పార్టీలు మార్చడంలో రంగులు మార్చే ఊసరవెల్లి కన్నా ఎక్కువగా ప్రమాద కరమైన వ్యక్తి వలసల రామకృష్ణ అని నంద్యాల జిల్లా వైసీపీ అధికార ప్రతినిధి రామకృష్ణ, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ రామచంద్రుడు, మున్సిపల్ వైఎస్ చైర్మన్ జాకీర్ అన్నారు. మినీ మహానాడులో బుగ్గన ప్రసన్న లక్ష్మి తదితరులు టిడిపి నాయకులు చేసిన అభి వృద్ధి ఏమీలేక మాజీ ఆర్థిక మంత్రిపై అభాండాలు వేయ డం టిడిపి నాయకులకు మతిభ్రమించినట్లు ఉందన్నారు. గజేంద్ర, పోస్టు ప్రసాద్, సోమేశ్ యాదవ్, రాజ వర్ధన్, పాతపేట హరి, శ్రీనివాసులు, చిరంజీవి, సుంకన్న, వడ్డే రంగస్వామి, సురేష్ పాల్గొన్నారు.

గ్రామీణ మహిళలకు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమం

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్: స్థానిక వెంకాయపల్లి నందు ఉన్న రవీంద్ర మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో మెరుగైన ఉపాధి కోసం నైపుణ్యాభివృద్ధి ద్వారా గ్రామీణ మహిళలను సాధికార పరిచే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని బ్రిటిష్ కౌన్సిల్, యుకెలోని టీసైడ్ విశ్వవిద్యాలయం, ఆర్ఎంజేఐటి సొల్యూషన్స్ నేతృత్వంలో జరగనుంది. నందనపల్లి, వెంకాయపల్లి, వసుపల గ్రామీణ మహిళలు వందకు పైగా ఈ కార్యక్రమానికి దరఖాస్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమం మహిళలకు సాఫ్ట్ స్కిల్స్, పరిశ్రమల సంబంధిత నైపుణ్యాలు మరియు ఆచరణాత్మక అనుభవం లాంటి నైపుణ్యాలను నేర్పించడం జరుగుతుంది. తద్వారా మహిళలు పరిశ్రమలలో ఉద్యోగాలు సులువుగా సంపాదించుకోగలరు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్.కె.ఇ.శ్రీనివాసమూర్తి హాజరయ్యారు. ఈ కార్యక్రమం ఆర్ఎంజెఐటి సొల్యూషన్స్ నేతృత్వంలో మహిళలకు తర్ఫీదునిస్తున్నందుకు, అందులో భాగమైనందుకు తనకెంతో గర్వంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమం వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జె.ఉషారాణి అధ్యక్షతన జరిగినది. ఈ కార్యక్రమంలో ఆర్ఎంజెఐటి సొల్యూషన్స్ మేనేజర్, ట్రైనర్ హరాపేస్, విద్యార్థులు పాల్గొన్నారు.

అసంఘటిత కార్మికుల ధర్నా

విశాలాంధ్ర - వెలుగోడు: మండలంలోని తహశీల్దార్ కార్యాలయం దగ్గర వెలుగోడు మండల అసంఘటిత కార్మికుల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ధర్నా నిర్వహించడం జరిగినది. మండల ఉపాధ్యక్షులు వెంకటయ్య అధ్యక్షతన జరిగిన ధర్నాను ఉద్దేశించి సిఐటియు మండల అధ్యక్షులు వి.నాగమోహన్, మండల నాయకులు మహమ్మద్ రఫీ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పెట్టుబడిదారుల పారిశ్రామికవేత్తల సంక్షేమం కోసం తీసుకుని వచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు కిషోర్ కృష్ణ బాష, వెంకటసుబ్బయ్య, రామ్ తుల్లా ఖాదర్, వలీ, మూర్తి చావలి, మోదిన్ నవి, రసూల్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - డోన్ రూరల్: కేంద్ర కార్మిక సంఘాలుతో పాటు ఈ నెల 20వ ఏఐటియుసి తలపెట్టిన దేశవ్యాప్త సారథిక సమ్మె దేశంలో పరిమాణాలు వల్ల జులై 9 నాటికి వాయిదా పడింది. స్థానిక పాత బస్టాండ్ గాంధీ చౌక్ నందు ఏఐటీయూసీ అధ్యక్ష కార్యదర్శుల అన్వర్ అబ్బాస్ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నంద్యాల జిల్లా ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి సుంకయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 44 చట్టాలను నాలుగు నల్ల చట్టాలుగా మార్చడం కేంద్ర ప్రభుత్వానికి తగదని కేంద్ర ప్రభుత్వానికి హెచ్చరించారు. హమాలి యూనియన్ నాయకులు కృష్ణ, ఆటో యూనియన్ నాయకులు మస్తాన్, తదితర హమాలీ ఆటో కార్మికులు పాల్గొన్నారు.

కౌలు రైతులకు గుర్తింపు కార్డు తప్పనిసరి

విశాలాంధ్ర - చాగలమర్రి: కౌలు రైతులకు గుర్తింపు కార్డు తప్పనిసరి అని మండల వ్యవసాయా ధికారి రంగనేతాజీ తెలిపారు. మండలంలోని మద్దూరు, కౌలుములపేట, కదిరిపురం గ్రామాలలో మంగళవారం పంటసాగు హక్కు పత్రాలపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కౌలు రైతులు కౌలుకార్డు పొందేందుకు, పంటసాగు హక్కు పత్రాలను పొందేందుకు రైతులు ఎలాంటి పత్రాలను తీసుకురావాలని వివరించారు. కౌలుకార్డు పొందిన రైతులకు బ్యాంకు రుణం కూడా పొందవచ్చని, పొలం యజ మానికి ఎలాంటి ఇబ్బంది లేకుండా ఉంటుందని తెలిపారు. పంట సాగు హక్కు పత్రాలకై కౌలు రైతులు వారి ఆధార్, పొలం పాసు పుస్తకం, భూ యజమాని ఆధార్, పొలం కౌలు అగ్రిమెంట్ ఇచ్చి పొందవచ్చని తెలిపారు. గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

మీడియా కన్వీనర్‌గా మంత్రి ఎన్ఎండీ ఫరూక్

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : కడపలో జరుగు మహానాడు 2025 కమిటీలను టీడీపీ జాతీయ అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ టీడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు మహానాడు కమిటీలను ప్రకటించారు. అందులో పత్రిక, మీడియా, సోషల్ మీడియా కమిటీ కన్వీనర్‌గా మంత్రి ఎన్ఎండి ఫరూక్‌ను ప్రకటించారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ మహానాడులో జరిగే కార్యక్ర మాలను, మహానాడులో జరిగే తీర్మానాలు, అధ్యక్షుల వారి ప్రసంగాలు, ముఖ్య నాయకుల సమావేశాలు, మహానాడులో జరిగే తీర్మానాలను మీడియాకు ఎప్పటికప్పుడు అందించడం జరుగుతుందని, ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియాలో మహానాడు వార్తలను కవర్ చేసేందుకు మీడియా మిత్రులు సహకరించాలని కోరారు.

అప్పుల బాధ తాళలేక రైతు ఆత్మహత్య

విశాలాంధ్ర -గూడూరు: మండలంలోని మునగాల గ్రామంలో చాకలి రంగన్న (40) అనే రైతు అప్పుల బాధ తాళలేక ఆత్మహత్య చేసుకుని మృతి చెందారు. కుటుంబ సభ్యులు, పోలీసులు వివరాల ప్రకారం మునగాల గ్రామానికి చెందిన చాగల రంగన్న వ్యవసాయంతో పాటు కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. తనకున్న ఎకరం పొలంతో పాటు 5 ఎకరాలు కౌలుకు తీసుకొని సాగు చేస్తున్నాడు. గత మూడేళ్లుగా దిగుబడి తగ్గి, కొద్దిపాటి పంట ఉత్పత్తులకు మద్దతు ధర లభించకపోవడంతో రూ.12 లక్షల దాకా అప్పులు చేసినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. వ్యవసాయానికి చేసిన అప్పులు తీర్చలేమోనని మనస్థాపానికి గురై మంగళవారం మధ్యాహ్నం పొలం వద్ద పురుగుల మందు ఆత్మహత్య చేసుకున్నారు. మృతునికి భార్య, ఇద్దరు కూతుళ్లు ఒక కుమారుడు ఉన్నారు. మృతిని భార్య సునీత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తిమ్మప్ప తెలిపారు.

జూలై 2 నుంచి విమాన సర్వీసులు : మంత్రి

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : కర్నూలు నుండి విజయవాడకు జులై 2వ తేదీ నుండి విమాన సౌకర్యం ప్రారంభమవుతుందని రాష్ట్ర పరిశ్ర మలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ ఒక ప్రక టనలో తెలిపారు. ప్రస్తుతానికి సోమవారం, బుధవారం, శు క్రవారాల్లో ఈ సర్వీసు నడుస్తుందన్నారు. త్వరలో ప్రతి రోజూ ఈ విమాన సర్వీసు నడుపుతామని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు చెప్పినట్లు మంత్రి టీజీ భరత్ తెలిపారు. కర్నూలు నుండి విజయవాడకు విమాన సర్వీసు అందుబా టులోకి రావడం శుభపరిణామం అన్నారు. ఓర్వకల్లు పారిశ్రామికాభి వృద్ధిలో విమాన సర్వీసు ఎంతో కీలకమన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మో హన్ నాయుడును పలుమార్లు కలిసి ఈ విషయంపై చర్చించి నట్లు ఆయన గుర్తుచేశారు. అడిగిన వెంటనే దీనిపై స్పందించి విమాన సర్వీసు అందుబాటులోకి తీసుకువచ్చిన కేంద్ర మంత్రికి కర్నూలు జిల్లా ప్రజల తరుపున మంత్రి టీజీ భరత్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

దళితులపై దాడులు అమానుషం

విశాలాంధ్ర - బనగానపల్లె: దళితులపై దాడులు అమానుషమని మాల మహానాడు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దస్తగిరి అన్నారు. మంగళవారం నాడు బనగానపల్లె పట్టణంలో మాల మహానాడు కార్యాలయంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దస్తగిరి మాట్లాడుతూ బనగానపల్లె మండలం పాతపాడు గ్రామంలో మాల కులము చెందిన బండెల పుల్లన్నను కూలి పనికి రాలేదని కులం పేరుతో దూషించుచు దాడి చేయడం అమానుషమని ఖండించారు. దాడికి పాల్పడిన అదే గ్రామానికి చెందిన చాకలి సుబ్బరాయుడు చాకలి నాగార్జున సాకలి మాదన్నపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తక్షణం కేసు నమోదు చేయాలని కోరారు. ఈ కేసు విషయమై జిల్లా ఎస్పీ కి జాతీయ కమిషన్కు ఫిర్యాదు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాయలసీమ అధ్యక్షులు బి.మద్దిలేటి మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి మారం నాగరాజు, మండల నాయకులు కె.శివుడు తదితర మాల మహానాడు కార్యకర్తలు పాల్గొన్నారు.

పండ్ల తోటల పెంపకంపై దృష్టి సారించాలి

విశాలాంధ్ర - సి.బెళగల్: రైతులు పండ్ల తోటల పెంపకంపై దృష్టి సారించి పండ్ల తోటలు పెంచుకోవాలని డివిజనల్ హార్టికల్చర్ అధికారి మదన్మోహన్ అన్నారు. మండల పరిధిలోని బ్రాహ్మణ దొడ్డి గ్రామంలో పొలాలను పరిశీలించిన అనంతరం మాట్లాడుతూ పండ్ల తోటల పెంపకంపై రైతులకు అవగాహన అవసరం అని, గ్రామాల్లో ఈ అవగాహన కార్యక్రమాలను విస్తృతం చేయాలని డివిజన్ హార్టీకల్చరల్ అధికారి మదన్ మోహన్ అన్నారు. మంగళవారం బ్రాహ్మణదొడ్డి లో గ్రామ హార్టీకల్చరల్ చెంచు రాజు సమక్షంలో పరిశీలన చేపట్టి ప్రభుత్వం ఉపాధి హామీ పథకం ద్వారా రైతులకు కొబ్బరి, దానిమ్మ, నారింజ, సపోట, అరటి, జామ తదితర పండ్ల ఫోటోలు పెంచుకోవడానికి తోడ్పాటునందిస్తుందని ఆయన అన్నారు. ఈ అవకాశాలను నీటి వసతులు ఉన్న రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు అలాగే ఈ పండ్లతోటల పెంపకం గురించి అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు.

రీ సర్వేను పకడ్బందీగా చేపట్టాలి

విశాలాంధ్ర - సి.బెళగల్: నిర్దేశించిన సమయంలో రీ సర్వేను పకడ్బందీగా చేపట్టి పూర్తి చేయాలని కర్నూలు ఆర్డీవో సందీప్ కుమార్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని బ్రాహ్మణ దొడ్డి గ్రామంలో జరుగుతున్న రీసర్వేను ఆర్డీఓ సందీప్ కుమార్ కర్నూలు వారు సందర్శించారు. రీసర్వేను పరిశీలించిన అనంతరం ఆర్డీవో సందీప్ కుమార్ మాట్లాడుతూ నిర్దేశించిన సమయం లోపల రీసర్వేని పూర్తి చేయాలన్నారు. తహశీల్దార్ పురుషోత్తముడు, మండల సర్వేయర్ నాగభూషణం, రీసర్వే డిప్యూటీ తహశీల్దార్ వెంకటేశ్వర్లు, వీఆర్ఓలు రమణ, మంజీరా, విఎస్‌లు తదితరులు పాల్గొన్నారు.

హనుమాన్ జయంతి సందర్భంగా భజన పోటీలు

విశాలాంధ్ర - తుగ్గలి: ఈ నెల 22న మండల కేంద్రమైన తుగ్గలి సమీపాన అటవీ ప్రాంతంలో వెలసిన కిష్టాపురం ఆంజనేయ స్వామి సన్నిధిన ఘనంగా భజన పోటీలు నిర్వహిస్తున్నట్లు వడ్ల వారి కుటుంబ సభ్యులు ప్రహ్లాద్, నాగార్జున, సీనులు తెలిపారు. ఈ భజన పోటీలో పాల్గొనదలచిన వారు రూ.300 ఎంట్రీ ఫీజు చెల్లించి తమ పేరును నమోదు చేయించుకోవాలని తెలిపారు. ఇందులో గెలుపొందిన వారికి మొదటి బహుమతి రూ.16 వేలు, రెండవ బహుమతి రూ.13 వేలు, 3వ బహుమతి రూ.10 వేలు, 4వ బహుమతి రూ.8 వేలు, 5వ బహుమతి రూ.6 వేలు, 6వ బహుమతి రూ.5500, 7వ బహుమతి రూ.5 వేలు, 8వ బహుమతి రూ.4వేలు, 9వ బహుమతి రూ.3 వేలు, 10వ బహుమతి రూ.2500, 11వ బహుమతి రూ.2 వేలు, 12వ బహుమతి వెయ్యి రూపాయలుగా పెట్టినట్లు తెలిపారు. రాత్రి పది గంటలకు డిప్పు తీసి పోటీలు ప్రారంభిస్తున్నట్లు ఈ పోటీలలో తుది నిర్ణయం న్యాయ నిర్ణేతలదే అని తెలిపారు.

వృద్ధులకు అన్నదానం

విశాలాంధ్ర -పత్తికొండ: పట్టణంలోని శారద వృద్ధాశ్రమంలో జూనియర్ ఎన్టీఆర్ 42వ జన్మదినంసందర్భంగా వృద్ధులకు ఆయన అభిమానులు అన్నదాన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా జూనియర్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షులు బి.టి.పవన్ కుమార్ మాట్లాడుతూ తమ అభిమాన సినీ నటుడు జూనియర్ ఎన్టీఆర్ జన్మదినం సందర్భంగా వృద్ధాశ్రమంలో ఉన్న వృద్ధులకు అన్నదానం చేయడం సంతోషంగా ఉందన్నారు. పుట్టినరోజు వేడుకల పేరుతో అనవసరమైన ఖర్చులు పెట్టడం మానుకొని సమాజంలో ఏ ఆసరా లేని అనాథలు, వృద్ధులకు తమవంతు చేయూతనిచ్చి, సేవా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు వినయ్ గౌడ్, శివ, రాజు, సాయి, చక్రి, రామచంద్ర, హరి, సురేంద్ర, మహేష్, నవీన్, మధు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను సత్వరమే పరిష్కరించండి

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల: ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులును సత్వరమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్, సాంఘిక సంక్షేమ అధికారి చింతామణి, జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బాల నాగన్న, నాగరాజు, కాశన్న, దేవదానం, రవికాంత్ బాబు, రమేష్ నాయక్, వెంకటేష్ నాయక్, మురళి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల వివరాలను ఎప్పటికపుడు విచారించి సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. కేసు వివరాలతో కూడిన నివేదికలను వారం రోజులకు ముందుగానే డివిఎంసి సభ్యులు అందజేయాలని సాంఘిక సంక్షేమ అధికారిని కలెక్టర్ ఆదేశించారు. ఏప్రిల్ 2022 నుండి మార్చి 2025 వరకు 287 మందిపై ఎఫ్ఐఆర్ నమోదు కాగా 471 మంది బాధితులకు సంబంధించి రూ.6.27 కోట్ల రూపాయల పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఇంకా ఏప్రిల్-2025 నుండి మే-2025 వరకు 15 మంది పై ఎఫ్ఐఆర్ కాగా 31 మంది బాధితులకు రూ.45.62 లక్షల రూపాయలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. అదే విధంగా మిగతా కేసులకు సంబంధించి ఇంకా రూ.1.73 కోట్ల రూపాయాలకు సంబంధించిన ప్రతిపాదనలు పంపడం జరిగిందని, అందుకు సంబంధించిన నగదు విడుదల అయిన వెంటనే బాధితులకు పరిహారం అందజేయడం జరుగుతుందన్నారు. జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు లేవనెత్తిన అంశాలు, గ్రామాల్లో స్మశాన వాటికల ఏర్పాటుపై సంబంధిత ఆర్డీఓలు, అధికారులు దృష్టి పెట్టాలన్నారు. ప్రస్తుతం ఉపాధి హామీ పనుల్లో స్మశాన వాటికలలో సదుపాయాలను కల్పించడానికి 5 లక్షల నుండి 8 లక్షల వరకు ఇవ్వడం జరుగుతుందని, సంబంధిత నిధులతో క్రీమటోరియం తదితర సౌకర్యాలు ఏర్పాటు చేసే అవకాశం ఉంటుందని, అందుకు తగిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని డ్వామా పిడిని కలెక్టర్ ఆదేశించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో ఎస్సీ, ఎస్టీ బ్యాక్ ల్యాగ్ ఖాళీల వివరాలను తెప్పించుకోవాలని సాంఘిక సంక్షేమ శాఖ అధికారిని కలెక్టర్ ఆదేశించారు.

సఫాయికర్మాచార్యులకు తగిన సౌకర్యాలు కల్పిస్తాం: సఫాయి కర్మాచారులు కాలువలు పరిశుభ్రం చేసేటప్పుడు తగిన మాస్కులు, గ్లౌజులు అందజేస్తామని కలెక్టర్ తెలిపారు. అదే విధంగా సఫాయి కర్మాచారులకు సకాలంలో వేతనాలు చెల్లించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాల ఏఎస్పీ మంద జవాలి అల్ఫోన్స్, నంద్యాల, డోన్, ఆత్మకూరు ఆర్డీఓలు విశ్వనాథ్, నరసింహులు, అరుణజ్యోతి, ఐటిడిఏ పిఓ వెంకట శివప్రసాద్, అదనపు మున్సిపల్ కమీషనర్ దాస్, డిఎంహెచ్ఓ వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

కబడ్డీ పోటీలో విజేతలకు బహుమతులు అందజేత

విశాలాంధ్ర - నందవరం: కనకవీడు గ్రామంలో వెలసిన శ్రీశ్రీ మహాయోగి తిక్క లక్ష్మమ్మ అవ్వ జాతర సందర్భంగా టిడిపి నాయకుల ఆధ్వర్యంలో కబడ్డీ పోటీలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గెలుపొందిన జట్లకు టిడిపి నాయకులకు డబ్బా ఈరన్న బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే డాక్టర్ బివి జయ నాగేశ్వర రెడ్డి ఆదేశాలతో 17 నుండి 19వ తేదీ వరకు కబ్బడి పోటీలు నిర్వహించామని, యువతకు క్రీడారంగంలో కృషి, పట్టుదలతో ముందుకెళ్లాలని, యువత తలుచుకుంటే ఏదైనా సాధించగల శక్తి సామర్థ్యాలు ఉన్నాయని, గ్రామాలలో క్రీడా అభివృద్ధి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. మొదటి బహుమతి ఎన్టీఆర్ యూత్‌కు రూ.10016, రెండవ బహుమతి బిజీ శివ టీమ్ రూ.6016, మూడవ బహుమతి సోమ నాయుడు టీమ్ రూ.4016లను దాతలు ఎమ్మెల్యే బివి జయ నాగేశ్వర రెడ్డి, టిడిపి నాయకులు చంద్రశేఖరన్న లు అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పిడుదు హనుమంతు, మాన్ దొడ్డి వీరన్న, డిలర్లు మునుస్వామి, నరసింహులు, దుబ్బన్న, రామలింగప్ప, శాస్త్రి, రాంబాబు, మినుగు ఈరన్న, మల్లయ్య గారి ఈరన్న, కోట్ ఎంపేర్లు కోటి, రాముడు, నాయుడు, టిడిపి కార్యకర్తలు యువకులు మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

హనుమాన్ శోభాయాత్ర విజయవంతం చేయండి

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : గత ఎనిమిదేళ్లుగా హనుమాన్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని విశ్వ హిందూపరిషత్, బజరంగ్ దళ్ నంద్యాల వారి ఆధ్వర్యంలో జరిగే వీరహనుమాన్ శోభా యాత్రను విజయ వంతం చేయాలని నగర అధ్యక్షులు వెంకట సుబ్బయ్య పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ హనుమంతుని తలచిన వెంటనే సకల భయాలు తొలగించి విజయం చేకూరుస్తాడని, అలాంటి అంజనీ పుత్రుని జన్మదినం సందర్భంగా ప్రతి ఏటా జరిగే శోభాయాత్ర ఈ సంవత్సరం అత్యంత వైభవోపేతంగా జరుపబోతున్నామన్నారు. శోభాయాత్ర సహ ప్రముఖ్ రాం ప్రసాద్ మాట్లాడుతూ 22వ తేదీ గురువారం సాయంత్రం 4 గంటలకు శోభాయాత్ర టెక్కె మార్కెట్ యార్డ్ నుండి ప్రారంభమై ఆద్యంతం కోలాట చెక్క భజనలతో, హనుమ వేషధారణలతో, దైవభక్తి పాటలతో హనుమంతుని విగ్రహ ఊరేగింపుతో సాగుతుందని తెలిపారు. బజరంగ్ దళ్ రాష్ట్ర కన్వీనర్ సందీప్ మాట్లాడుతూ హైందవ శంఖారావం హిందూ సమాజంలో నింపిన స్ఫూర్తికి కొనసాగింపుగా అత్యంత భారీ సంఖ్యలో హనుమ భక్తులు పాల్గొనే ఈ శోభాయాత్రలో నగరవాసులు కుటుంబ సమేతంగా పాల్గొని, హనుమంతుని కృపకు పాత్రులు కాగలరని అన్నారు. ఈ సమావేశంలో నంద్యాల జిల్లా ఉపాధ్యక్షులు కాల్వ శేష సాయి, కమ్మయ్య, మోహన్ కిరణ్, చింతలపల్లె వాసు, హిమశేఖర్, వెంకట సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నంద్యాల పట్టణంలో కార్డెన్ సెర్చ్ ఆపరేషన్

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : పట్టణంలోని బైటిపేట నందు నంద్యాల వన్ టౌన్ సీఐ సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక పోలీసులు, క్యూఆర్టి సిబ్బంది బృందాలుగా ఏర్పడి కార్డెన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా అనుమానితుల ఇల్లు, అనుమానిత వ్యక్తులు, రౌడీ షీటర్లు, నేరచరిత్ర గల వారి ఇళ్లను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అనుమానితులు, నేరచరిత్ర గలవారు, రౌడీషీటర్లు ఏదైనా నేరాలలో పాల్గొంటున్నారనే అనుమానంతో వారి వేలి ముద్రలను మొబైల్ సిస్టం చెక్ డివైస్ ద్వారా పరిశీలించారు. ఈ సందర్భంగా సీఐ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బైటిపేటలో కార్డెన్ సెర్చ్ నిర్వహించడం జరిగిందని, రౌడీ షీటర్ల ఇళ్లని తనిఖీచేసి సరైన ధ్రువపత్రాలు లేని 10 బైక్‌లు, 2 ఆటోలు స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. అనంతరం బైటి పేటలోని ప్రజలతో సమావేశం ఏర్పాటు చేసి పత్రాలు లేని వాహనాలను కొనడం, తాకట్టు పెట్టుకోడం, దొంగలించడం లాంటి పనులు చేయరాదని, గంజాయి రవాణ, విక్రయం లాంటి నేరాలు చేస్తే నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేసి రౌడీషీట్లు ఓపెన్ చేసి పీడీ అక్ట్ పెడతామని హెచ్చరించారు. ప్రస్తుతం సమాజంలో జరిగే నేరాలపై అప్రమత్తంగా ఉండాలని రోడ్డు ప్రమాదాలు, మహిళలపై జరిగే నేరాలు, సైబర్ క్రైమ్ నేరాలు మొదలగు వాటిపై అవగాహన కల్పిస్తూ ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా రోడ్డు భద్రత ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని తెలిపారు. రాత్రి 10 గంటల తరువాత అనవసరంగా బయట తిరిగితే బైండ్ ఓవర్ కేసులు పెడతామని, రౌడీషీటర్ల మీద, సస్పెక్ట్ షీటర్ల కదలికల మీద గట్టి నిఘా ఉంచడంతో పాటు చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

నీటిని వృథా చేస్తే కొళాయి కనెక్షన్ కట్

విశాలాంధ్ర - కర్నూలు సిటీ: నగరంలోని ఎవరైనా తాగునీటిని వృథా చేస్తే సంబంధిత గృహ, వాణిజ్య సముదాయ కొళాయి కనెక్షన్‌ను కట్ చేయాలని నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన బాపూజీ నగర్, పాత బస్టాండ్, సి.క్యాంపు రైతు బజార్ ప్రాంతాల్లో పర్యటించారు. బాపూజీ నగర్ నందు డ్రైనేజీ కాలువలో మురుగునీరు ప్రవాహం అధికంగా ఉండటంతో సిల్ట్ తొలగింపునకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, సంబంధిత ఇంజ నీరింగ్ అధికారులతో సమన్వయం చేసుకొని సమ స్యను పరిష్కరించాలని హెల్త్ ఆఫీసర్ ను ఆదేశించారు. అదే ప్రాంతంలో కొందరు తాగునీటిని వృథా చేస్తుండడాన్ని గమనించిన కమిషనర్ స్థానిక ప్రజలకు నీటిని సక్రమంగా వాడుకోవాలసిన ఆవశ్యక తను వివరించారు. ఎవరైతే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ త్రాగు నీటిని వృథా చేస్తారో, అట్టి వారి కొళాయి కనెక్షన్ కట్ చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లా డుతూ నగరంలో తాగునీటి ఎద్దడి ఏర్పడకుండా పకడ్బందీ చర్యలు తీసుకున్నామని, అయితే కొంత మంది విలువైన త్రాగు నీటిని రోడ్లు కడగటానికి, వాహనాలు కడగటానికి వాడుతూ తాగునీటిని దుర్వినియోగం చేయడం సమంజసం కాదన్నారు. తాగునీటిని పొదుపుగా వాడుకుంటూ నగరంలోని మిగిలిన ప్రజల త్రాగు నీటి అవసరాలకు నీరు అందు బాటులో ఉండుటకు సహకరించాలని కోరినారు. కార్యక్ర మంలో ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, పారిశుధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, తనిఖీ దారులు వలి, అనిల్, తదితరులు పాల్గొన్నారు.